Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, అక్టోబరు 15, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పాతాళంలో దాక్కున్నా వదలం.. అమిత్ షా హెచ్చరిక



మనేసర్ (హరియాణా): ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద ప్రధాన కేంద్రాలు, స్థావరాలు, లాంచ్‌పాడ్‌లను ధ్వంసం చేసి.. ఇక వారికి ఎక్కడా సురక్షిత ప్రాంతం అనేది లేకుండా చేశామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రవాదులు పాతాళంలో దాక్కున్నా మన సైనిక బలగాలు వేటాడుతా యని స్పష్టంచేశారు.

# లొంగిపోయిన మల్లోజుల

## 60 మంది అనుచరులతో మహారాష్ట్రలో లొంగుబాటు

- సోమవారం రాత్రి 10 గంటలకు గడ్చిరోలి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు..
- 7 ఏకే-47 సహా 54 తుపాకులు పోలీసులకు అప్పగింత
- లొంగిపోయినవారిలో ముగ్గురు డీకేఎస్‌జెడ్‌సీ సభ్యులు
- పదిమంది డివిజనల్ కమిటీ సభ్యులు ఉన్నట్లు పోలీసుల వెల్లడి..
- 16న అధికారికంగా ప్రకటించనున్న మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్
- 1980 నుంచి పీపుల్స్‌వార్ ద్వారా సాయుధపోరాటం మొదలు
- 2011లో సోదరుడు మల్లోజుల కోటేశ్వర్‌రావు ఎన్‌కౌంటర్
- అనారోగ్యం, పార్టీతో రాజకీయ విభేదాలతోనే లొంగుబాటు



పెద్దపల్లి: తొలితరం మావోయిస్టు అగ్రనేత, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోయారు. ఆయన తలపై రూ.6 కోట్ల వరకు రివార్డు ఉంది. 60 మంది అనుచరులతో కలిసి ఆయన గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు. వేణుగోపాల్‌తోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరినీ సోమవారం రాత్రి 10 గంటల సమయంలో హెూద్రి గ్రామం నుంచి పోలీస్ వాహనాల్లోనే గడ్చిరోలి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు తరలించినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. లొంగిపోయినవారిలో ముగ్గురు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జెడ్‌సీ) సభ్యులు, పదిమంది డివిజనల్ కమిటీ సభ్యులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, మల్లోజుల లొంగుబాటును మహారాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ నెల 16న మీడియా సమావేశంలో అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించనున్నారని సమాచారం. మల్లోజుల భార్య, గడ్చిరోలి దళ సభ్యురాలు తారక్క 2024 డిసెంబర్ 31న లొంగిపోయారు. ఆపరేషన్ కగార్ వల్ల పార్టీ ఆనవాళ్లు లేకుండా తుడిచిపెట్టుకుపోవడంతో ఇక పోరాడలేమని గ్రహించి మావోయిస్టు పార్టీలో కొందరు లొంగుబాట పట్టారు. మల్లోజుల కూడా సాయుధ పోరాట పంథాను వీడుతున్నట్లు ఇటీవలే లేఖ విడుదల చేశారు. మావోయిస్టు పార్టీ చరిత్రలో మల్లోజుల కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆయన సోదరుడు మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్ జీ కూడా పార్టీలో అగ్రనేతే. ఆయన 2011లో పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. కిషన్‌జీ భార్య పోతుల కల్పన గతేడాది తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు.

### లొంగుబాటుకు కారణాలివే..

వేణుగోపాల్‌కు ప్రస్తుతం 70 ఏళ్లు. ఆయనపై 100కుపైగా కేసులున్నాయి. అనారోగ్య, వ్యక్తిగత కారణాలతోపాటు మారుతున్న రాజకీయ పరిస్థితులు కూడా ఆయన లొంగుబాటుకు కారణమని చెబుతున్నారు. ప్రజల నుంచి రోజురోజుకూ ఆదరణ తగ్గుతుండటం, అడవులపై బలగాల పట్టు పెరిగిన కొద్దీ.. వాటిని వదిలి కొత్త ప్రాంతాలకు వెళ్లడంపై వేణుగోపాల్ విభేదిస్తూ వస్తున్నారు. సాయుధ పోరు వదిలి రాజకీయ వేదికగా ఉద్యమించాలని కొంతకాలంగా చెబుతున్నారు. ఈ విషయంపై ఆగస్టు 15న 'టెంపరరీ ఆర్మ్‌డ్ స్ట్రగుల్ అబాండెన్'పేరిట విడుదల చేసిన లేఖ సెప్టెంబర్ 17న వెలుగుచూడటం పార్టీలో

(మిగతా 2వ పేజీలో)




## ఈ నెల 16న కేబినెట్ భేటీ

హైదరాబాద్ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈ నెల 16వ తేదీ (గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు జరుగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశం తెలంగాణ సచివాలయం 6వ అంతస్తులోని కేబినెట్ సమావేశం హాల్లో నిర్వహించనున్నారు. మంత్రులు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని ప్రధాన కార్యదర్శి ఈ ఆదేశాల్లో

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ ఓట్ చోరీపై
# నేడు హైకోర్టుకు..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి
- ఓట్‌చోరీపై రాహుల్ గాంధీ స్పందించాలి
- కాంగ్రెస్ అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయి
- ఏకంగా 23 వేల ఓట్లు ఎలా పెరిగాయని నిలదీత




హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో నమోదైన నకిలీ ఓటర్లను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. డూప్లికేట్ ఓటర్ల నమోదు ద్వారా అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా విశ్వసనీయత ప్రశ్నార్థకమైన

(మిగతా 2వ పేజీలో)

## ఫోన్ ట్యాపింగ్ కేసులో 'సుప్రీం' కీలక ఆదేశాలు

ఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు తన ఐ క్లౌడ్ పాస్‌వర్డ్ రీసెట్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ పొడిగించింది. రీసెట్ చేసిన తర్వాత డేటా డిలీట్ చేశారని తేలితే కేసు డిస్మిస్ చేస్తామని జస్టిస్ మహదేవన్ హెచ్చరించారు. ఈ కేసుపై జస్టిస్ బీవీ నాగరత్నం, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఇవాళ(అక్టోబర్ 14, మంగళవారం) విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది

(మిగతా 2వ పేజీలో)



## ఏపిని అడ్డుకోండి




పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు టెండర్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం సీడబ్ల్యూసీకి లేఖ



## బీజేపీ, బీఆర్ఎస్ మాట మార్చాయి

- బీసీ రిజర్వేషన్లపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్
- 40 పేజీలతో సుప్రీంలో ఎస్ఎల్పీ
- న్యాయం జరుగుతుందనే నమ్మకముంది



## నేడు మాగంటి సునీత నామినేషన్

- బీఫామ్‌తో పాటు రూ.40 లక్షల చెక్కు ఇచ్చిన కేసీఆర్
- 19న భారీ ర్యాలీతో మరోమారు నామినేషన్

## 'అగ్రకులాల వాళ్లు వెళ్తుంటే.. ఇప్పటికీ లేచి నిలబడుతున్నారు!' ::: సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: ఓబీసీ రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని సమర్థించుకుంటూ.. ఈ వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో మధ్యప్రదేశ్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే 15,000 పేజీల ఆ అఫిడవిట్ ఆసక్తికర అంశాలనే పొందుపరిచింది. ప్రాచీన భారతంలో లేని కుల వివక్ష.. విదేశీ ఆక్రమణల కాలం నుంచే మొదలైందని, అది ఇప్పటికీ సమాజంలో కొనసాగుతోందంటూ ఉదాహరణలతో సహా అందులో ప్రస్తావించింది. మధ్యప్రదేశ్

(మిగతా 2వ పేజీలో)



## 20 మంది సజీవ దహనం

# మీ అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి

- మంగోలియా అధ్యక్షుడు ఖురెల్‌సుఖ్ ఉఖ్నాతో ప్రధాని మోదీ వ్యాఖ్య
- ఇరువురు నేతల మధ్య కొనసాగిన ద్వైపాక్షిక చర్చలు
- మంగోలియా పౌరులకు ఉచితంగా ఈ-వీసాలిస్తామన్న మోదీ



న్యూఢిల్లీ: మంగోలియా దేశాభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నాలుగురోజుల భారత పర్యటనలో భాగంగా మంగళవారం ఢిల్లీకి చేరుకున్న మంగోలియా అధ్యక్షుడు ఉఖ్నా ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక ఉఖ్నా భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఇరువురి ద్వైపాక్షిక చర్చల తర్వాత మోదీ మాట్లాడారు. " భారత్, మంగోలియా బంధం కేవలం ద్వైపాక్షికం కాదు. అంతకుమించిన గాఢమైన, ఆత్మీయ, ఆధ్యాత్మిక బంధం. మన ఇరుదేశాల భాగస్వామ్యం ఇరు దేశాల ప్రజల సత్సంబంధాల్లో ప్రతిబింబిస్తోంది. భారత్ అందించిన

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

బుధవారం, అక్టోబరు 15, 2025

# లొంగిపోయిన మల్లోజుల

కలకలం రేపింది. పార్టీలో తీవ్ర చర్చకు దారితీయడంతో ఆయుధాలు సరెండర్ చేయాలని పార్టీ ఆదేశించింది. వేణుగోపాల్ లొంగుబాటును మహారాష్ట్ర గడ్చిరోలి, ఉత్తర బస్తర్, దండకారణ్యంలోని మెజారిటీ మావోయిస్టు అనుచరగణం సమర్థిస్తోంది. కానీ, మావోయిస్టు అగ్రనేతలు పుల్లూరి ప్రసాద్, పార్టీ తెలంగాణ కమిటీ, సెంట్రల్ కమిటీ నేతలు ఆయన నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు.

**తండ్రి బాటలో పోరాట మార్గం..**

మల్లోజుల వేణుగోపాల్‌ది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి (ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కేంద్రం). బ్రాహ్మణ కుటుంబంలో 1956లో ఆయన జన్మించారు. తండ్రి మల్లోజుల వెంకటయ్య స్వాతంత్ర్య సమర యోధుడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కూడా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా తామ్రపత్రం అందుకున్నారు. ఆయన వెంకటయ్య 1997లో మరణించారు. తల్లి మధురమ్మ గతేడాది కాలం చేశారు. మరో సోదరుడు ఆంజనేయులు కేడీసీసీ బ్యాంకులో పనిచేసి రిటైరయ్యారు. తండ్రి బాటలోనే పేద ప్రజల హక్కుల కోసం మల్లోజుల కోటేశ్వర్‌రావు, వేణుగోపాల్ ఉద్యమించారు. జగిత్యాల జైత్రయాత్ర అనంతరం 1978లో అజ్ఞాతంలోకి వెళ్లారు. 1980లో పీపుల్స్‌వార్ ఆవిర్భావ సభ్యులుగా వ్యవహరించారు. 1986లో పెద్దపల్లిలో డీఎస్పీ బుచ్చిరెడ్డిని అప్పటి పీపుల్స్‌వార్ నక్సల్స్ కాల్చి చంపారు. ఆగ్రహించిన పోలీసులు వెంకటయ్య %-% మధురమ్మ ఇంటిని కూల్చివేశారు. దీంతో కొంతకాలం వారు గుడిసెలో తలదాచుకున్నారు. వేణుగోపాల్ దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి అధినేతగా పనిచేశారు. మహారాష్ట్ర, ఏపీ, గోవాతోపాటు పశ్చిమ కనుమల్లో పార్టీ కార్యకలాపాలు విస్తరించారు. 2010లో పార్టీ అధికార ప్రతినిధి చెరుకూరి రాజ్‌కుమార్ అలియాస్ ఆజాద్ మరణం తరువాత ఆయన స్థానాన్ని భర్తీ చేశారు. 2010లో గడ్చిరోలిలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల ఊచకోతలో ఇతనే మాస్టర్ మైండ్ అని పోలీసుల రికార్డులు చెబుతున్నాయి. 2011లో పశ్చిమబెంగాల్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ఆయన సోదరుడు మల్లోజుల కోటేశ్వర్‌రావు మరణించారు. ఆ తరువాత సెంట్రల్ ఇండియా అడవుల్లో పార్టీని బలోపేతం చేయడంలో వేణుగోపాల్ వ్యూహాలు రచించారు. ఆయన గడ్చిరోలి జిల్లాలో పనిచేసే సమయంలో తారక్కను వివాహమాడారు. 2018లో ఆమె మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. 44 ఏళ్లపాటు అజ్ఞాతంలోనే ఉన్న ఆయన పార్టీ విధానాలతో విబేధించి జనజీవన స్రవంతిలో కలిశారు. వేణుగోపాల్ తెలుగు, హిందీ, ఇంగ్లిష్, కోయ భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరని చెబుతారు. 'సాధన'అనే కలం పేరుతో గోండుల జీవితాలకు అక్షరరూపం ఇచ్చారు. సరిహద్దు, రాగో అనే నవలు రాశారు.



### అడవి నుంచి అమ్మకు లేఖ


**తన తల్లి మధురమ్మ అంత్యక్రియలకు రాలేకపోయిన వేణుగోపాల్.. మీడియాలో కథనాలు చూసి 'అమ్మా.. నన్ను మన్నించు'అని లేఖ రాశారు. 'నీకు, అమరుడైన నా సోదరునికి.. మన కుటుంబానికి ఏ కలంకం రాకుండా, జనానికి దూరం కాకుండా తుదివరకూ నమ్మిన ఆశయాల కోసం నిలబడతానని మరోసారి హామీ ఇస్తున్నా.. అమ్మా'అంటూ లేఖ విడుదల చేశారు. దానికి విరుద్ధంగా వేణుగోపాల్ లొంగిపోవడం చర్చనీయాంశంగా మారింది.**

# జూబ్లీహిల్స్ ఓట్ చోరీపై నేడు హైకోర్టుకు..

నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలన్నారు. తాము లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. ఓట్ చోరీకి సంబంధించిన రుజువులను తమ పార్టీ కార్యకర్తల సహకారంతో రెండు రోజుల వ్యవధిలోనే ప్రజల ముందు పెట్టామన్నారు. అయినా ఎన్నికల కమిషన్ ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఓటరు జాబితాలో చోటుచేసుకున్న అక్రమాలపై మంగళవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తాము రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసి 24 గంటలు దాటినా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో బుధవారం హైకోర్టును ఆశ్రయిస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు.

**అసాధారణంగా ఓట్లు పెరిగాయ్..**

'తెలంగాణ ఓట్ చోరీ అంశంపై రాహుల్ గాంధీ స్పందించాలి. బిహార్‌లో ఓటు చోరీ జరిగితే తెలంగాణలో ఓట్ల చోరీ ద్వారా ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది. రాహుల్ గాంధీ రాజ్యాంగం ప్రతులను చేతిలో పట్టుకొని అన్ని రాష్ట్రాల్లో నీతి సూక్తులు వల్లె వేస్తున్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం దొంగ ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కింది అధికారులతో కుమ్మక్కైన అంశాన్ని రాహుల్ గాంధీ పరిగణనలోకి తీసుకొని ఇక్కడ జరిగిన దొంగ ఓట్ల అంశంపై స్పందించాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా 23వేల ఓట్లు పెరిగాయని ఎన్నికల సంఘం చెబుతోంది. మరో 12వేల ఓట్లు తొలగించామని చెబుతున్నా అసాధారణంగా ఓట్లు పెరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన వ్యక్తి అక్రమంగా ఓటరు ఐడీ కార్డులను పంపిణీ చేయడంపై ఎన్నికల సంఘం కేసు కూడా నమోదు చేసింది.




కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ సొంత తమ్ముడు వెంకట్ ప్రవీణ్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఎన్నికల అక్రమాల కోసం కిందిస్థాయి అధికారులను కాంగ్రెస్ ఉపయోగించుకుందనే అనుమానం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికి మూడు ఓట్లు ఉన్న తర్వాత స్వేచ్ఛగా ఎన్నిక జరుగుతుందని ఎలా అనుకోవాలి. ఎన్ని రకాల కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారు'అని కేటీఆర్ పేర్కొన్నారు.



# 20 మంది సజీవ దహనం

రాజస్థాన్‌లోని జైసల్మేర్ నుంచి జోథ్‌పూర్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగి 20 మంది సజీవ దహనమయ్యారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితులను స్థానిక జవహర్‌ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక బృందాలు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశాయి. జైసల్మేర్ నుంచి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రైవేట్ బస్సు జోథ్‌పూర్ బయలుదేరింది. జైసల్మేర్‌కు 20కిమీ దూరంలో థాయత్ గ్రామ సమీపంలో బస్సు వెనుక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, క్షణాల్లోనే బస్సంతా వ్యాపించాయి. దీంతో ప్రయాణికులు భయంతో కేకలు వేయడంతో స్థానికులు స్పందించి ఫైర్ సిబ్బందికి తెలియజేశారు. బాధితులకు సహాయ చ ర్యలు చేపట్టారు. బస్సులో మొత్తం 57మంది ప్రయాణికులు ఉన్నారు. మృ తుల్లో నలుగురు మహిళలు, ముగ్గురు పిల్లలు, ఉన్నారని జైసల్మేర్ మున్సిపల్ కౌన్సిల్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ క్రిష్ణపాల్ సింగ్ రథోర్ వెల్లడించారు. బస్సులో ఉన్న వారిలో కొందరు కిటికీలు పగుల గొట్టి బయటపడ్డారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. బస్సు ఇంజిన్ లేదా వైరింగ్ షార్టు సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు. రాజస్థాన్ సిఎం భజన్‌లాల్ శర్మ మృతుల కుటుంబాలకు సంతాపం వెలిబుచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# 'అగ్రకులాల వాళ్లు వెళ్తుంటే.. ఇప్పటికీ లేచి నిలబడుతున్నారు!'



బీజేపీ ప్రభుత్వం ఏప్రిల్ 21, 2021లో.. ఓబీసీ రిజర్వేషన్లను 14 శాతం నుంచి 27 శాతానికి పెంచింది. దీంతో మొత్తం రిజర్వేషన్లు 73 శాతానికి చేరాయి. అయితే ఇది రాజ్యాంగ విరుద్ధంగా 50% రిజర్వేషన్ పరిమితిని ఉల్లఘించేలా ఉందని(ఇంద్రా సాహ్నీ కేసు), ఈ నిర్ణయం రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నమేనని అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో రాజ్యాంగ పరిమితులు, సామాజిక న్యాయం మధ్య సమతుల్యతపై చర్చ మొదలైంది. ఈ లోపు.. నిశ్చయ సోనిర్బే అనే ఓబీసీ నేతతో పాటు ఎనిమిది మంది ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో అఫిడవిట్ దాఖలు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తాజాగా.. ఆ అఫిడవిట్‌లో రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం సమర్థించుకుంది. ప్రాచీన భారతదేశం కులాల లేని, ప్రతిభ ఆధారిత సమాజంగా ఉండేదని అందులో ప్రముఖంగా పేర్కొంది. వేద కాలాన్ని సమానత్వ యుగంగా అభివర్ణిస్తూ.. విదేశీ ఆక్రమణల వల్ల కుల వివక్ష వచ్చిందని తెలిపింది. అదే సమయంలో, రైతులు, కళాకారులపై కుల ఆధారిత దోపిడీ వల్ల దేశ ఆర్థిక పతనం జరిగిందని పేర్కొంది. వర్గ వివక్ష ఇంకా కొనసాగుతోందని వాదించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వ శాఖల్లో 56% ఓబీసీ ఉద్యోగులు.. ఉన్నత కులాల వారు పక్కన నుంచి పోతుంటే ఇప్పటికీ లేచి నిలబడతారు అని ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ క్రమంలో.. దామోహ్‌లో జరిగిన ఓ ఘటనను ప్రముఖంగా ప్రస్తావించింది. ఓబీసీ కుష్వాహ్ వర్గానికి చెందిన ఓ యువకుడు, ఓ బ్రాహ్మణుడి ఏఐ ఇమేజ్ క్రియేట్ చేశాడని పాదాలు కడిగించి.. బలవంతంగా ఆ నీటిని తాగించారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో కేసు నమోదైంది కూడా. ఇలాంటి ఘటనలతో.. కుల వివక్ష సమాజంలో పేరుకుపోయిందనే విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం గుర్తించాలని విజ్ఞప్తి చేసింది. జాతి నిర్మాణంలో భాగంగానే.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో.. ఓబీసీ రిజర్వేషన్లను పెంచామని అఫిడవిట్‌లో పేర్కొంది. ఇదే కాదు.. సుదీర్ఘమైన అఫిడవిట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ సైన్స్ యూనివర్సిటీ 2023లో గోప్యంగా నిర్వహించిన ఓ సర్వే వివరాలను పొందుపరిచింది. మధ్యప్రదేశ్ వ్యాప్తంగా 10 వేల గ్రామీణ కుటుంబాలను ఈ సర్వేలో భాగం చేశారు. ఇందులో 5,578 మంది అంటే 56 శాతం.. అగ్రవర్ణాల వాళ్లు తమ నుంచి గౌరవాన్ని ఆశిస్తున్నారని, ఆఖరికి వాళ్లు వెళ్తుంటే మంచంలో కూడా కూర్చోనివ్వరని.. లేచి నిలబడి గౌరవించాల్సిందేనని పేర్కొన్నారు. 3,397 కుటుంబాలు అంటరానితనం, అస్పృశ్యత కొనసాగుతున్నట్లు వెల్లడించారు. 3,763 కుటుంబాలు.. కలిసి భోజనం చేసేందుకు ఇతర కులాల వాళ్లు అంగీకరించరని తెలిపారు. చివరకు.. కులం కారణంగానే తమ ఇళ్లలో పూజలు నిర్వహించేందుకు పూజారులు ముందుకు రావడం లేదని 3,238 మంది తెలిపారు. ఓబీసీకి చెందిన సగం మహిళలు.. వ్యవసాయ కూలీలుగానో, కూలీ పనులు చేసుకుంటునో గడుపుతున్నారని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో ఓబీసీల జనాభా అత్యధికంగా ఉందని.. అయినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉన్నారని వాదించింది. అయితే ఈ అఫిడవిట్‌లో సాంకేతిక అంశాలు ఇంకా పరిశీలించాల్సి ఉందని పేర్కొంటూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టును సమయం కోరారు. దీనిపై ద్విసభ్య ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రోజువారీ విచారణకు అనుకూలమైన కేసు అని, వాయిదాల వల్ల ప్రజలకు న్యాయం ఆలస్యం అవుతుందని తెలిపింది. అత్యంత ప్రాధాన్యత గల కేసుగా అభివర్ణిస్తూనే.. చివరకు నవంబర్ 9వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇదిలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించగా.. దానిని ఎత్తివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఇటు మధ్యప్రదేశ్ రిజర్వేషన్ కోటా పిటిషన్ విచారణ కొనసాగుతుండడం గమనార్హం.

# నేడు మాగంటి సునీత నామినేషన్

## బీఫామ్‌తో పాటు రూ.40 లక్షల చెక్కు ఇచ్చిన కేసీఆర్

### 19న భారీ ర్యాలీతో మరోమారు నామినేషన్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీత బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నా రు. హంగూఆర్భాటానికి తావు లేకుండా తొలిసెట్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మరో నలుగురితో వెళ్లి నామినేషన్ వేస్తారు. ఈ నెల 19న మరో సెట్ నామి నేషన్ పత్రాల దాఖలు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహణకు బీఆర్‌ఎస్ సన్నాహాలు చేస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలందరూ ఈ ర్యాలీలో పాల్గొంటారని బీఆర్‌ఎస్ వర్గాలు వెల్లడించాయి. కాగా మాగంటి సునీత మంగళవారం ఎర్రవల్లి నివా సంలో పార్టీ అధినేత కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చేతుల మీదుగా సునీత బీఫామ్‌ను అందుకున్నారు. ఎన్నికల ఖర్చు కోసం పార్టీ తరఫున సునీతకు రూ.40 లక్షల చెక్కును కూడా కేసీఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ కుటుంబ సభ్యులతోపాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పద్మారావుగౌడ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

# మీ అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి

1.7 బిలియన్ డాలర్ల ఆర్థికసాయంతో మంగోలియాలో చేపట్టిన చమురు శుద్ధి కర్మాగారం ప్రాజెక్ట్ ఆ దేశ ఇంధన రక్షణకు మరింత భద్రత చేకూరుస్తుంది. విదేశాల్లో భారత్ చేపట్టిన అతిపెద్ద అభివృద్ధి భాగస్వామ్య ప్రాజెక్ట్ ఇదే. ఇందులో మంగోలియా సిబ్బందితోపాటు 2,500 మందికిపైగా భారతీయ నిపుణులు పనిచేస్తూ ఈ ప్రాజెక్ట్‌ను సుసాధ్యం చేస్తున్నారు. ఇది మాత్రమేకాకుండా ఎన్నో అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాల భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. ఇండో%-%పసిఫిక్‌లో స్వేచ్ఛా, సులభతర, సమగ్రత వాణిజ్యానికి ఇరుదేశాలు కృషిచేస్తున్నాయి. గ్లోబల్ సౌత్ వాణిని గట్టిగా ఇరుదేశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. మంగోలియా పౌరులకు భారత్ ఉచితంగా ఈ%-%వీసాలను అందించనుంది" అని మోదీ చెప్పారు.

**పలు రంగాల్లో పరస్పర సహకారం**

ఈ సందర్భంగా ఉఖ్నా భారత్‌ను పొగిడారు. "స్వచ్ఛ ఇంధన రంగంలో భారత్ అద్భుతంగా నాయకత్వ పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ సౌరకూటమిలోనూ భారత్ తనదైన కీలక భూమిక పోషిస్తోంది" అని శ్లాఘించారు. తర్వాత మోదీ మాట్లాడారు. "బౌద్ధమతం విషయంలో ఇరుదేశాలు తోబుట్టువులే. గౌతమ బుద్ధుడి ముఖ్య శిష్యులైన సరిపుత్ర, మౌద్గల్యయానల పవిత్ర అవశేషాలు వచ్చే ఏడాది మంగోలియాకు భారత్ అప్పగించనుంది. గందన్ బౌద్ధారామానికి భారత్ త్వరలో ఒక సాంస్కృతిక ఉపాధ్యాయుడిని పంపనుంది. ఆయన అక్కడి బౌద్ధ ప్రాచీన ప్రతులను అధ్యయనం చేయనున్నారు. మంగోలియాలో బౌద్ధమత వ్యాప్తికి నాటి బిహార్‌లోని పురాతన నలంద విశ్వవిద్యాలయం ఎంతగానో సాయపడింది. ఇప్పుడు అదే రీతిలో గందన్ మఠం, నలంద వర్సిటీల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తాం"అని మోదీ చెప్పారు. "లద్దాఖ్ స్వయంప్రతిపత్తి పర్వతప్రాంత అభివృద్ధి మండలి, మంగోలియాలోని అరా?ంగాయ్ ప్రావిన్స్‌ల మధ్య సాంస్కృతిక బంధం బలపడేందుకు మంగళవారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం. రక్షణ మొదలు భద్రత, ఇంధనం, గనులు, సమాచార సాంకేతికత, విద్య, ఆరోగ్యం, సంస్కృతిక సహకార రంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యం, పరస్పర సహకారం మరింత బలపడింది" అని మోదీ అన్నారు. 1955లో ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలు మొదలయ్యాయి.

# ఈ నెల 16న కేబినెట్ భేటీ

పేర్కొన్నారు. కాగా, సిఎం రేవంత్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బిసి రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టులు, పలు అంశాలపై ఇందులో చర్చించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో 40 పేజీల పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ విచారణ గురువారం ఉంది. దీంతో రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విచారణ ముందు కేబినెట్ భేటీ ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో కేబినెట్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

# బీజేపీ, బీఆర్ఎస్ మాట మార్చాయి

## బీసీ రిజర్వేషన్లపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

ఢిల్లీ: అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ చేసిన తీర్మానానికి బీజేపీ, బీఆర్ఎ స్ మద్దతు ఇచ్చి ఇప్పుడు మాట మార్చాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇవాళ ఢిల్లీలో సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింగ్వీతో భేటీ అయ్యారు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ పై చర్చిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ 40 పేజీలతో కూడిన ఎస్ఎల్పీ దాఖలు చేసినట్టు చెప్పారు. హైకోర్టు జీవో నంబర్ 9 పై విధించిన స్టే ఎత్తి వేయాలని కోరినట్టు చెప్పారు. తెలంగాణలో అత్యంత శాస్త్రీయంగా నిర్వహించిన కుల గణన అంశాలను పిటిషన్ లో నివేదించామన్నారు.సు ప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని నమ్మకం ఉందని చెప్పారు.

# ఎపిని అడ్డుకోండి

హైదరాబాద్ : పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు టెండర్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం సీడబ్ల్యూసీకి లే ఖ రాసింది. పోలవరం -బనకచర్ల లింక్ ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నపటికీ ఈ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇటీవలే ఏపీ ప్రభుత్వం కొత్త టెండర్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌పై తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా టెండర్‌ను రద్దు చేయాలని సీడబ్ల్యూసీకి లేఖ రాసింది. బనకచర్ల టెండర్, సర్వే నిలిపివేయాలని వి జ్ఞప్తి చేసింది. ఎట్టి పరిస్థితుల్లో పోలవరం - బనకచర్ల లింక్ ప్రా జెక్టును ఆమోదించవద్దని కోరింది. పోలవరం డీపీఆర్‌కు విరుద్ధంగా ఈ టెండర్ ఉందని తెలంగాణ ఆరోపించింది. కాగా ఇటీవలే ఈ ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని, సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామని మంత్రి స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో 'సుప్రీం' కీలక ఆదేశాలు

సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని.. ఆయనను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలన్నారు. "కస్టోడియల్ ఇంటరాగేషన్ ద్వారానే నిజాలు బయటికి వస్తాయి. ఐ ఫోన్, ఐ క్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వడం లేదు. ప్రభుత్వం మారగానే హార్డ్ డిస్క్‌ల్లో డేటా ధ్వంసం చేశారు. కొత్తగా 50 హార్డ్ డిస్కులు అక్కడ పెట్టారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, బిల్డర్లు, వ్యాపారుల ఫోన్లు టాప్ చేశారు. నక్సలైట్ల పేరుతో ఈ కార్యక్రమాలన్నీ చేశారు. డేటా మొత్తం డిలీట్ చేసి డివైసెస్ మాకు ఇచ్చారు" అని కోర్టుకు సిద్ధార్థ లూథ్రా తెలిపారు. ప్రభాకర్‌రావు తరఫున శేషాద్రి నాయుడు తన వాదనలు వినిపిస్తూ.. డివైస్ రీసెట్ చేసేందుకు సిద్ధమన్నారు. ఇరు వాదనలు విన్న ధర్మాసనం?.. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్‌వర్డ్‌ను రీసెట్ చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల (నవంబర్ 18)కి వాయిదా వేసింది.





# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాలినడకన ఎంపీ వద్దిరాజు ఎన్నికల ప్రచారం

జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే ) : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాలినడకన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర కు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కే.టీ.రామారావు యూసఫ్ గూడ డివిజన్ బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్య కార్యకర్తలతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే.శివమ్మ పాపిరెడ్డి హిల్స్ మైదానంలో సోమవారం జరిగిన పార్టీ సభకు ఎంపీ రవిచంద్ర నాయకత్వాన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర మంగళవారం ఉదయం యూసఫ్ గూడ డివిజన్ ప్రగతినగర్ నందు కొలువైన వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కాలినడకన ఎన్నికల ప్రచారం జరిపారు. ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుస్తె శ్రీకాంత్,ఆశీస్ కుమార్ యాదవ్,వాసాల వెంకటేష్,పర్వతం సతీష్,కోట్ల వినోద్ కుమార్,మంజుల, భాగ్యలక్ష్మి,విమల తదితరులు తన వెంట రాగా గులాబీ కండువాలు మెడలో వేసుకుని ప్రగతినగర్, లక్ష్మీనరసింహ నగర్,యూసఫ్ గూడ చెక్ పోస్ట్ తదితర చోట్ల పలు వీధుల్లో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు,ప్రజలకు రావలసిన బకాయిలను వివరిస్తూ కార్డులు పంపిణీ చేశారు.గృహిణులు, వ్యాపారస్తులు, మైనారిటీలు, యువకులు, మెకానిక్స్,వృద్ధులను ఎంపీ రవిచంద్ర తదితర నాయకులు కలిసి సర్కారు వైఫల్యాలను వివరిస్తూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయ్యాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","కారు గుర్తుకే మన ఓటు","బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మకే మన ఓటు అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



## బీఆర్ఎస్ అభ్యర్థి సునీత తదితర ప్రముఖులతో ఎంపీ వద్దిరాజు కలిసి ఎన్నికల ప్రచారంలి

జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత తదితర ప్రముఖులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర,సునీతలు కార్పోరేటర్స్ రాజ్ కుమార్ పటేల్,హేమ, నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్,పర్వతం సతీష్,నర్సింగ్ తదితర నాయకులతో కలిసి మంగళవారం సాయంత్రం యూసఫ్ గూడ మెట్రో స్టేషన్,చెక్ పోస్ట్, లక్ష్మీనరసంహ నగర్, ప్రగతినగర్ తదితర చోట్ల కాలినడకన ఎన్నికల ప్రచారం జరిపారు.వారు గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్,కారు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిన ఆవశ్యకత గురించి వివరిస్తూ "బాకీ కార్డు"లను ఓటర్లకు అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు సునీతకు బొట్టు పెట్టి, శాలువాలతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు.యువత పలుచోట్ల "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","కారు గుర్తుకే మన ఓటు","అమర్ హై అమర్ హై మాగంటి గోపన్న అమర్ హై"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానం

హైదరాబాద్, అక్టోబర్ 14: తెలంగాణలో విద్యార్థులు ఉద్యోగాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సుల ఆన్ లైన్ లో శిక్షణకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందిన నేషనల్ స్కిల్ అకాడమీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. డిప్లొమా, పీజీ డిప్లొమా, మాస్టర్ ప్రోగ్రాంలలో కోర్సులు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఇంటర్ పాస్ నుంచి పీజీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 5 నుంచి 10 నెలల వ్యవధిలో కోర్సులు పూర్తి అవుతాయాని తెలిపారు. కోర్స్ పూర్తి చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో సర్టిఫికెట్ జారిచేస్తామని పేర్కొన్నారు. ఏఐ రంగంలో నైపుణ్యాలు పెరుగుతున్నప్పటికీ సాఫ్ట్వేర్, ఐటీ, ఫైనాన్స్, హెల్త్ కేర్, మీడియా, ప్రభుత్వ, రక్షణ, వ్యవసాయం, రిటైల్, గేమింగ్, విద్య వంటి రంగాల్లో నైపుణ్యాల డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాబోయే ఐదు సంవత్సరాల్లో 40 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు ఏఐ రంగంలో సృష్టించబడతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాలకు సెల్ నెంబర్: 9505800050 లో సంప్రదించాలని ఆయన కోరారు.



## డైసెల్ ల్యాబొరేటరీస్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అనుభవపూర్వక అభ్యాసం, పరిశ్రమ సందర్శన కార్యక్రమాలలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్ పీ) ఎం.ఫార్మా, పరిశోధక విద్యార్థులు ప్రముఖ పరిశోధన ఆధారిత ఔషధ సంస్థ డైసెల్ లాబొరేటరీస్ ను సందర్శించారు. డైసెల్ చిరల్ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ తల్లూరి గీతం విద్యార్థులను స్వాగతించగా, అధ్యాపకులు డాక్టర్ గటాడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియా సింగ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్శనలో భాగంగా, విద్యార్థులు క్రోమాటోగ్రఫీ, స్పెక్ట్రోస్కోపీ, సూపర్ క్రిటికల్ ఫ్లూయిడ్ క్రోమాటోగ్రఫీ యూనిట్లతో సహా వివిధ విశ్లేషణాత్మక విభాగాలను పర్యటించారు. పరిశ్రమ నిపుణులు వారికి డేటా సమగ్రత, సిస్టమ్ అనుకూలత, నాణ్యత నిర్వహణ వ్యవస్థల గురించి వివరించారు. పారిశ్రామిక ప్రమాణాలు, ఉత్తమ పద్ధతులపై వారికి అవగాహన కల్పించారు. విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ, నాణ్యత నియంత్రణ, నియంత్రణలపై విద్యార్థులు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. ఈ సందర్శన తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ-ప్రపంచ అనువర్తనాలతో సమర్థవంతంగా అనుసంధానించడమే గాక గీతం యొక్క ఫలిత-ఆధారిత విద్య (ఓబీఈ) ఫ్రేమ్ వర్క్ తో అనుసంధానించి, పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేసింది. ఇంత మంచి పర్యటనను ఏర్పాటు చేసినందుకు స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్, అధ్యాపకులు డాక్టర్ బి.దుర్గాప్రసాద్, డాక్టర్ పి.ప్రతీక్, డాక్టర్ సి.బప్పాదిత్య, డాక్టర్ గటాడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియాసింగ్ లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభోత్సవం

### శిబిరాన్ని ప్రారంభించిన పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్

మేడిపల్లి , వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 14 : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని బుద్ధ నగర్ రోడ్ నెంబర్ వన్ ఎస్వీ ఫ్లోరా అపార్ట్మెంట్స్ ఎదురుగా వై.ఎమ్.ఐ. క్లబ్ ఆఫ్ తెలంగాణ ఎంటర్ ప్రేన్యూర్స్ లో పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ



కార్పొరేటర్ నవీన్ రెడ్డి తో కలిసి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా ప్రారంభించారు. వై.ఎం.ఐ క్లబ్ ఆఫ్ తెలంగాణ ఎంటర్ ప్రేన్యూర్స్ తో మరియు లెన్స్ కార్ట్ ఉప్పల్ డిపో, జనరల్ ఫిజీషియన్ అండ్ డెంటల్ కాన్సల్టెషన్లు, కంటి తనిఖీ, క్యాన్సర్ స్క్రినింగ్ మరియు ఆడియో మెట్రి వంటి ఉచిత పరీక్షలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు ప్రభాకర్ వంగేటి, పి.ఎం.సి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి మరియు సక్రు నాయక్, మేడిపల్లి వీరాంజనేయ ఆలయ డైరెక్టర్ ప్రశాంత్, మరియు పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి .నియోజకవర్గంలోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించడం పట్ల నరసింహ గౌడ్ ని ఆయన అభినందించారు. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిసి రోడ్ల నిర్మాణం పునర్నిర్మానం చేయాలి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరువు పట్టణంలో శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం పునర్నిర్మానం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేడు పటాన్చెరు జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయం ఈ ఈ కి మెమో రాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు మాట్లాడుతూ పటాన్ చెరువు పట్టణంలో డ్రైనేజీల పేరుతో తవ్వి ఐదు నెలలు గడుస్తున్నా సీసీ రోడ్ల పునర్నిర్మానం చేయలేదు అని అన్నారు. శాంతినగర్ శ్రీనగర్కాలనీలలో డ్రైనేజీ కోసం తవ్విన సిసి రోడ్లను ప్రస్తుతం బాగు చేయకపోవడంతో డ్రైనేజీ నీరంతా పొంగి పొర్లుతుందని అన్నారు. వెంటనే సిసి రోడ్లు పునర్ నిర్మాణం చేయాలని అన్నారు. పట్టణంలోని ఎంజీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయిందని అన్నారు. సాకి చెరువు ఎఫ్టిఎల్ పూర్తిగా కబ్జాలకు గురవుతున్నదని, కబ్జాల కుగురవుతున్న భూమిని స్వాధీనం చేసుకొని పట్టణ ప్రజల అవసరాల కోసం పార్కును నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని, కుక్కల నుంచి ప్రజలు అనేక ఇబ్బందిలు ఎదుర్కొంటున్నారని అన్నారు. పటాన్చెరు పట్టణంలో లక్షలాది రూపాయల ఆస్తి పన్నును ప్రతి సంవత్సరం ప్రజల నుండి వసూలు చేస్తూ, మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యత సంబంధిత అధికారులు మరిచిపోతున్నారని అన్నారు. పట్టణంలో పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎండీ వాజిద్ అలీ, చంద్ర కిరణ్ సింగ్, నారాయణ, నర్సింగ్ రావు, మల్లీ కార్జున్, సురేందర్, మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీలతో సమగ్ర అభివృద్ధి.. సంక్షేమం

**ప్రతి ప్రభుత్వ శాఖలో జవాబుదారితనం పెరగాలి**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పౌర సేవ కేంద్రం ప్రారంభం..**

**నూతన మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు**

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి..**



పటాన్చెరు : పటాన్చెరు నియోజకవర్గంలో నగరీకరణ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీలను అప్ గ్రేడ్ చేస్తూ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని.. వీటి ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర సేవా కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాబోయే తరాలకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధితో కూడిన పట్టణాలను అందించాలన్న లక్ష్యంతోనే గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పెద్ద ఎత్తున నిధులతో పాటు సమీకృత అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు. పౌర సేవ కేంద్రాల ద్వారా ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కారం అందించేందుకు వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ శాఖలో జవాబుదారితనం పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. నూతన మున్సిపాలిటీలకు సైతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో పరిపాలన సౌలభ్యం, సమీకృత అభివృద్ధి కోసం నూతనంగా ఐదు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం పదిహేను కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీల కంటే మెరుగైన పరిపాలన అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 2047 విజన్ ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పైసాకు అకౌంటబిలిటీ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పౌర సేవ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఫల్గుణ కుమార్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూరుశాతం పన్నులు వసూలు చేయాలి

## సిబ్బంది క్షేత్రస్థాయిలో మరింతగా కృషి చేయాలి: జోనల్ కమిషనర్




శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (వాయిస్ టుడే): బల్దియాలో తగు ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి జోన్‌లో ఆస్థి పన్ను వసూళ్లను అత్యంత పకడ్బందీగా వసూలు చేయాలని జోనల్ కమీషనర్ హేమంత్ బోరడే పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. కొన్ని డాకెట్స్‌లలో సాధారణ పురోగతి నమోదవుతున్నదని వాటిల్లో సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. జోన్ పరిధిలో ఆస్థిపన్ను వసూళ్ల పురోగతిపై డీసీలు, పన్ను విభాగం ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లుతో జోనల్ కమీషనర్ హేమంత్, మంగళవార జోనల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరుఆర్‌సీపూర్ సర్కిళ్ల వారీగా ఇచ్చిన లక్ష్యంతో పాటు చేరుకున్న లక్ష్యాన్ని 34 డాకెట్ల వారీగా సమీక్షించారు. అనంతరం జడ్‌సీ హేమంత్ బోరడే ఐఎఎస్ మాట్లాడుతూ 2025-26 ఆర్థికక సంవత్సరానికి గాను రూ. 557.25 కోట్ల లక్ష్యం నిర్ధరణ కాగా ...ఇప్పటి వరకు రూ. 326.58 కోట్ల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నట్లు పేర్కొన్నారు. వేడుకలు, పలు ఎన్నికలు , పండుగల నేపథ్యంలో కొంత మేర పన్ను వసూళ్ల పురోగతి మందగించిందని, ఇక నుంచి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లు మరింత పురోగతిని చూపించాలని ఆదేశించారు. కొన్ని డాకెట్లలో పన్ను వసూళ్లు ఆశాజనకంగా లేవని, సంబంధిత ఏఎంసీలు పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టి వేగవంతం అయ్యేలా చూడాలని జడ్‌సీ హేమంత్ బోరడే ఐఎఎస్ ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో అయిదున్నర నెలలే ఉన్నందున ఆస్థిపన్ను వసూళ్ల వంద శాతం లక్ష్యాన్ని గడువులోగానే చేరుకోవాలని స్పష్టం చేసారు. ఇక నుంచి ఈ ప్రక్రియపై నిరంతరం సమీక్షలు చేపడతామని, అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకోబోమని జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డ్ ఐఎఎస్ పేర్కొన్నారు. ఆస్థిపన్ను వసూళ్లపై అభివృద్ధి పనులు ఆధారపడి ఉన్నందున సిబ్బంది మరింత మెరుగైన పనితీరును కనబరచాలన్నారు.



## దుండిగల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు యువకుడు ఆత్మహత్య యత్నం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్-గండిమైసమ్మ మండల కార్యాలయం ముందు దుండిగల్-1 తండాకు చెందిన సిద్దు నాయక్(27) అనే యువకుడు మండల తహసీల్దార్ తన భూమిని ఓ బడా సంస్థకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని తమకు తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకునే ప్రయత్నం చేసాడు. సకాలంలో స్పందించి పోలీసులు యువకుడిని వారించి ఆత్మహత్యా యత్నాన్ని విరమింపజేశారు. బాధితులు బానోతు సిద్దు నాయక్, బానోతు స్వాతి తెలిపిన వివరాల ప్రకారం గాగిల్లాపూర్ గ్రామం సర్వే నంబర్ 148/ఇ లోని ఐదు గుంటలు, సర్వే నంబర్ 150/ఇ లోని రెండు గుంటలు 1950 నుండి తమ వారసుల ద్వారా సంక్రమించిందన్నారు. 2006 లో ఆర్ఓఆర్ ప్రొసీడింగ్ నంబర్ 2037/06 మా కుటుంబీకులకు బదిలీ చేశారన్నారు. పట్టా నెంబర్ 614,ద్వారా పాస్ బుక్ 484935, పట్టా నంబర్.615 ద్వారా పాస్ బుక్ నెంబర్.484932 భూదాన్ ల్యాండ్ పేరుతో పాస్ బుక్ లు మంజూరు అయ్యాయన్నారు. పాస్ బుక్ లు ఇవ్వడానికి 6 లక్షలు డిమాండ్ చేశారని ఇవ్వనందుకే ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు ఆందోళన చేపడుతామన్నారు.పోలీసుల జోక్యంతో పరిష్కారానికి మార్గం పోలీసుల జోక్యం తో రెండు సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యకు పరిష్కారం లభించినట్లు అయ్యింది. బాధితుల ఆందోళనను విరమింపజేసిన పోలీసులు సమస్యను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.బాధితుల ఆందోళనతో దిగి వచ్చిన తహసీల్దార్ త్వరలో పాస్ బుక్ లు అందజేస్తానంటూ హామీ ఇచ్చినట్లు సమాచారం.



## తెలంగాణ టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

బషీర్ బాగ్ : అక్టోబర్ 14 ( వాయిస్ టుడే ) అత్యంత ప్రతిస్టాత్మకంగా జరిగిన తెలంగాణ టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో పల్లపోలు హరినాథ్ రెడ్డి ప్యానల్ అత్యధిక మెజారిటీతో గెలిచింది. హైదరాబాద్ నిజాం క్లబ్ లో జరిగిన 2025-2027 టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో హరినాథ్ రెడ్డి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని టాక్స్ ప్రాక్టిషనర్స్ ఘనంగా సన్మానించారు. కార్యవర్గంలో ఉపాధ్యాక్షులుగా కె. హుస్సేన్ వలి మరియు ఎం. రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బైర రమేష్ , కోశాధికారిగా సాదు రామారావు, ఉప కార్యదర్శులుగా బాగుల శ్రీనివాస్ మరియు జీ. రమేష్ , ఈసీ మెంబర్స్ గా ఎం.వీ.ఎల్. నరసింహారావు, షైక్ ఏజాజ్ , కేవీ.రామశాస్త్రి, మహేందర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై సభ్యులకు జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. పూర్తి స్థాయిలో అవగాహన పెంచడంతో పాటు వాట్స్ యాప్ గ్రూపు , జూమ్ మీటింగ్ ద్వారా సందేహాలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తమ అసోసియేషన్ కు ల్యాండ్ కేటాయించాలని హరినాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.

## నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలకు హాజరుకారున్న భువనగిరి ఎంపి..చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):- తుంగతుర్తి నియోజకవర్గం లో బుధవారం మధ్యాహ్నం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి వివిధ కార్యక్రమాలకు హాజరుకానున్నారు. నియోజకవర్గంలోని శాలిగౌరారం మండలం బలిశెట్టి గూడెం గ్రామంలో వోట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి మద్దతుగా దేశం బాగు కోసం నిర్వహించే కార్యక్రమంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే మందుల సామెల్ తో జరిగే కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం 5:00లకు



తుంగతుర్తి ఇటీవలే మరణించిన మాజీ మంత్రివర్యులు టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. సాయంత్రం 6:00గంటలకు పెర్కకొండారం గ్రామంలో ఇటీవల మరణించిన పలు బాధిత పరామర్శిస్తారు. అదే రోజు రాత్రి 8:00లకు బీఎంఆర్ సార్థా కన్వెన్షన్ సెంటర్ లో రిసెప్షన్ కు హాజరవుతారని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది.

## తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిది):- తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, క్యూ ఆర్,కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్‌లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను http //www.telangana.gov.in/telanganarising అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలిపారు.



## ప్రభుత్వ,ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### - సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు సూచనలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు ఉన్నారు. ఆలేరు అభివృద్ధి,గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగతి తెలుసుకోవడం జరిగింది. ఆలేరు, భువనగిరి అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలనువిజయవంతం చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యేలను అభినందించారు. ప్రజలకు ఎల్లప్పుడు ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండి ప్రజా అభివృద్ధిలో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు వారు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారికి వివరించినట్లు వారు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు టికెట్ ఇచ్చి గెలిపించాలని, టిక్కెట్లు రాని వారిని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు వారిని గుర్తించి వారికి వేరే విధంగా అవకాశం కల్పించేందుకు కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలకు హితవు పలికినట్లు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఏది ఏమైనా సరే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మరోసారి విజయ ఢంకా మోగించాలని అందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, బూత్ కమిటీ సభ్యులు, డివిజన్ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించినట్లు వారు పేర్కొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

### రూ.20 లక్షలతో ఉప్పల్ భారత్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే మంగళవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ఓల్డ్ భారత్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 20 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారి సత్యనారాయణ,బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే ఓల్డ్ భారత్ నగర్ లో స్ట్రోమ్ వాటర్ డ్రైన్, సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ మేనేజర్ సత్యనారాయణ గారు,సల్లా ప్రభాకర్ రెడ్డి, ముత్యంగారి రామ్,లక్ష్మణ్,ప్రశాంత్ రెడ్డి,గౌరిగ చిరంజీవి,కరే రాజు,హరి బాబు,చిన్న,నవీన్ గౌరిగ కళమ్మ,ఆలే మల్లేష్,ఆలే వెంకటేశ్,బట్కిరి శివ,కణమైన నరేష్,రంగుల శేఖర్ ముదిరాజ్,వంశీగౌడ్,శివ పాల్గొన్నారు.

## భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను, క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- భూభారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను, క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల తహసీల్దార్ కార్యాలయానికి ఆకస్మిక జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యాలయం కి వచ్చిన దరఖాస్తుదారులను ఎందుకు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. జనన, మరణాల, ధృవీకరణ పత్రాలు, కుల ,ఆదాయ ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని అన్నారు.

భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వేగంగా క్లియర్ చేయాలి అన్నారు. సాదాబైనామ పరిష్కరానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ భూముల విషయం లో క్షేత్రస్థాయి లో పరిశీలించలన్నారు.బీబీనగర్ మండలం సర్వేయర్ కు కలెక్టర్ మెమో జారీ చేశారు. మండలం లో సర్వే కోసం దరఖాస్తులు ఎక్కువగా ఉండటం,సర్వే చేయడానికి, ఎక్కువ సమయం తీసుకోవడం,సర్వే చేసినవాటీలో ఎక్కువ రిజెక్ట్ చేయడం వంటివి తన దృష్టికి రావడం తో మెమో జారీ చేయమని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పోషన్ అభియాన్ లో భాగంగా బీబీనగర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించాలని ఉద్దేశంతో పోషణమాంసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గర్భిణి స్త్రీ లు మంచి పౌష్టికాహారం తీసుకోవడం , రోజు యోగ,ధ్యానం చేయడం వల్ల తో సార్ నా ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. దానివల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి అంగన్వాడీ సెంటర్ కి రోజు గర్భిణి స్త్రీ లువచ్చి సెంటర్ లో ఇచ్చే బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. మీకు పిల్లలు పుట్టిన తర్వాత కూడా పిల్లలకు ఇచ్చే బాలామృతం తినిపించడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి అంగన్ వాడి సెంటర్ లలో కనీసం 20 మంది పిల్లలు ఉండేలా చూడాలన్నారు. అంగన్వాడీ సెంటర్ పరిధిలో ఉండే ప్రతి చిన్నారి మన అంగన్వాడీలోకి వచ్చేలా చూడాలన్నారు. అనంతరం ఏం ఎల్ ఎచ్ పి కి షోకాజ్ నోటీస్ జారీ జిల్లా కలెక్టర్ జారీ చేశారు.బీబీనగర్ మండలం గూడూరు పల్లె దవాఖాన ని ఆకస్మిక లో తాళం ఉండటంతో ఎం ఎల్ ఎచ్ పి కి షోకాజ్ నోటీసును జిల్లా కలెక్టర్ జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎర్రగడ్డ డివిజన్ బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు

జూబ్లీహిల్స్ 14 అక్టోబర్ (వాయిస్ టుడే) : ఎర్రగడ్డలోని బి ఆర్ ఎస్ అభ్యర్తి మాగంటి సునీత గెలుపు కోసం మనందరం కష్టబడి పనిచేరయాలని రాష్ట్ర మొత్తం ఈ ఎన్నికలపై ఉందన్నారు.. మళ్ళీ కేసీఆర్ రావాలి.. ముఖ్య అతిథులుగా పాల్గున్నారు. సునీత లక్ష్మ రెడ్డి మాజీ మంత్రివర్గులు. మల్కాజ్గిరి కాంటెస్టెంట్ ఎంపీ లక్ష్మారెడ్డి.. మూసాపేట్ కార్పొరేటర్ శ్రవణ్.. ఎర్రగడ్డ అంటెస్టెంట్ కార్పొరేటర్ పల్లవి యాదవ్.... ఎర్రగడ్డ టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు డి సంజీవ. దసరి శ్రీకాంత్ తరుణ్ ఇతరులు పాల్గున్నారు..

యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ A-బ్లాక్‌లో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ గారి సతీమణి అయేషా, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ. ఇతర స్థానిక నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గడప గడపకు వెళ్ళి ప్రచారం నిర్వహించారు.

- జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే )



# కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావం ప్రజాదరణ ఉన్న వ్యక్తులకే పదవులు దక్కుతాయి

## ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్
## పీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, అక్టోబర్ 14(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పార్టీ పట్ల అంకిత భావం ప్రజాసేవా దృక్పథం ప్రజాదరణ ఉన్న వ్యక్తినే కార్యకర్తల అభిప్రాయ సేకరణ అనంతరమే జిల్లా అధ్యక్షుడిని నియమించనున్నట్లు ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దేశవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు నియామకం ప్రక్రియను ప్రారంభించడం తెలిసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోనూ జిల్లా అధ్యక్షుల నియామకం కోసం కసరత్తు మొదలైంది. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ కోసం ఆమె మంగళవారం మూసాపేట కైతలాపూర్ రోడ్ లోని లియో ఫంక్షన్ హాల్ లో కూకట్ పల్లి నియోజకవర్గ%శీ% కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంచార్జ్ బండి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ అధికారం, పదవుల కోసం పార్టీ పట్ల నిబద్ధత సీనియారిటీ సిన్సియారిటీ ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులను మాత్రమే పార్టీ తగిన రీతిలో గౌరవిస్తుందని గుర్తిస్తుందన్నారు. ఇతర పార్టీల మాదిరి అధిష్టానం ఆదేశాల మేరకు నాయకులను నియామకం కాకుండా కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుడు నియామకం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన మేరకు దేశవ్యాప్తంగా ఇదే తరహాలో జిల్లా, నియోజకవర్గ%శీ%, మండల%శీ%, గ్రామ%శీ%, బూత్ స్థాయి వరకు పార్టీ పదవులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుందన్నారు. సమావేశం అనంతరం ఆమె కార్యకర్తలతో వ్యక్తిగతంగా కలిసి అభిప్రాయ సేకరణ చేశారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానన్నారు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాధరణ ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరు ఏమి చేయలేరు అన్నారు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందన్నారు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ 8 లక్షల చెక్కును బాధితుడి ఇంటికి వెళ్లి స్వయంగా అందజేసినట్లు తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో యువతకు ఉద్యోగాల కల్పనలో విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో తెలంగాణ ప్రభుత్వం భారతదేశానికే దిక్సూచిగా ఉందన్నారు. ఏ నాయకుడూ పైనుంచి ఊడిపడడని ప్రజల నుంచే పుట్టుకొస్తాడన్నారు నాయకులుగా ఎదగాలంటే ప్రజా ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజల్లోనే ఉండాలని సూచించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. స్థానిక నాయకులు ప్రభుత్వ స్థలాలను చెరువులను కబ్జాలు చేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారని రమేష్ ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్లనాగిరెడ్డి తూము వేణు టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్ , జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,కర్క పెంటయ్య, సంజీవరావు, గంధం రాజు ,డివిజన్ అధ్యక్షులు, మరియు డివిజన్ మహిళా అధ్యక్షురాలు ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బిసి ఎస్సీ ఎస్టీ విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అర్హులకు ప్రమోషన్ల నిరాకరణ దారుణం : ఔటా

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అర్హత కలిగిన అధ్యాపకులకు ప్రమోషన్లు నిరాకరించడం దారుణమని అవుటా అధ్యక్షుడు ప్రొఫెసర్ మనోహర్ తెలిపారు. "ప్రతిభా నైపుణ్యం అనే పేరుతో అన్యాయం చేస్తున్నారు. మినిట్స్ రికార్డ్ చేయకపోవడం, రిజెక్షన్ కారణాలు వెల్లడించకపోవడం పారదర్శకత లేకపోవడమే" అని విమర్శించారు. బెస్ట్ టీచర్, బెస్ట్ రీసెర్చర్ అవార్డు పొందిన అధ్యాపకులను కూడా రిజెక్ట్ చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రమోషన్లలో అవకతవకలపై ప్రభుత్వం నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వెంకటేశ్వరరావు, వెంకట్ దాస్, రోజారాణి, సుజాత, అపర్ణ, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## మాగంటి సునీత గోపినాథ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తా

### బిఆర్ఎస్వీ నాయకులు నాగారం ప్రశాంత్

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపినాథ్ ను గెలిపించాలని బిఆర్ఎస్వీ నాయకులు నాగారం ప్రశాంత్ కోరారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో మోస పూరిత మాటలు చెప్పి అధికారం కి వచ్చారు అని మండి పడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ కి డిపాజిట్లు గల్లంతు చేయాలనీ జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం వస్తే హామీలపై నాయకులను నిలదీయాలన్నారు. మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు.

## బషీర్ బాగ్ పీజీ లా కళాశాల ఓయూ విద్యార్థులకు దుందుభి హాస్టల్ కేటాయించండి

### ఓయూ చీఫ్ వార్డెన్ డా. జీ శ్రీనివాస్ రావు కి వినతి పత్రం



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):125 ఏళ్ల చరిత్ర గల పీజీ న్యాయ కళాశాల బషీర్ బాగ్ విద్యార్థులు హాస్టల్ సదుపాయం లేక అనేక సంవత్సరాల నుంచి పడుతున్నటువంటి బాధలు అనేకం, 5%ఘుతీం% లా విభాగంలో ఇంటర్మీడియట్ అర్హతతో ప్రవేశం పొందిన గ్రామీణ ప్రాంత నిరుపేద హాస్టల్ మెస్ వసతి సౌకర్యం లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతూ తమ చదువును కొనసాగించలేకపోతున్నారు, ఈ కాలేజ్ నుండి చదువుకున్నవారు దేశంలో అత్యున్నత స్థాయిలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు గా ఉన్నారు. యూనివర్సిటీ వివిధ విభాగాల విద్యార్థుల సౌకర్యార్థం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన దుందిబి హాస్టల్ ని కేటాయించాలని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో విద్యార్థులు చీఫ్ వార్డెన్ డా. జీ. శ్రీనివాస రావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వినతి పత్రం ఇచ్చిన వారిలో %చీూఖ×% నాయకులు రవితేజ , బషీర్బాగ్ లా కళాశాల విద్యార్థులు మనోజ్, గణేష్, సాయి ప్రదీప్, నీలేష్,నరేష్, ఎల్లేశ్వర్,మూసేబ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) బి. శివధర్ రెడ్డిని హైదరాబాదులో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి..శాలువతో సత్కారం చేసి.వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రసాదం అందజేశారు.**

**- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి )**





**జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల ప్రచారం నడుస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసి చర్చించిన జూబ్లీహిల్స్ బిహారీ సీనియర్ లీడర్ బాల ప్రకాష్**

## తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా మన మున్నూరుకాపు సోదరి సూదం మాధవి ఏకగ్రీవం



హైదరాబాద్, అక్టోబర్ 14(వాయిస్ టుడే) : తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ మరియు బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ జడ్జి), ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో తెలంగాణ బాడీ బిల్డింగ్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ (టీబీబీపీఎస్ఏ) అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా సూదం మాధవిని ఎన్నుకునారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు సూదం మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బాడీ బిల్డింగ్ క్రీడలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు కొత్త కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అసోసియేషన్ బాడీ బిల్డింగ్ అభివృద్ధికి పాటుపడుతామని నూతన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేసారు. రాష్ట్రంలో బాడీ బిల్డింగ్ ఫిజిక్ స్పోర్ట్స్‌ను కొత్త నాయకత్వంతో అసోసియేషన్‌ను ముందుకు తీసుకెళ్తామన్నారు. తెలంగాణ బాడీ బిల్డింగ్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ భారత ప్రభుత్వ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఏపీ), మరియు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపు పొందిన ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ (ముంబై) అనుబంధ సంస్థగా పనిచేస్తోందని తెలిపారు.

**నూతనంగా ఎన్నికైన కమిటీ........**

తెలంగాణ బాడీ బిల్డింగ్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా సూదం మాధవి, ఉపాధ్యక్షులుగా పి శ్రీనివాస్, కార్యదర్శిగా రంజన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా యేసప్ప (అప్పా), కోశాధికారిగా మొహమ్మద్ ఇంతియాజ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా పొన్నాల సుదర్శన్ మున్నూర్ ఇతరులను ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం కోసం కృషి

### తూము వినయ్ కుమార్



కూకట్ పల్లి, అక్టోబర్ 14(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోని మెద్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించినట్లు తూము వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, యువతకు ప్రాధాన్యతనిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనే సంకల్పంతో ఈ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తమ కుటుంబం గత దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో సేవలు అందిస్తున్నదని, తండ్రి తూము శ్రీనివాస్ రావు కూడా పార్టీ పట్ల విశ్వాసంతో ఎన్నో సంవత్సరాలుగా పని చేశారని గుర్తుచేశారు. తాను అమెరికాలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసి, ఆధునిక ఆలోచనలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. మెద్చల్ జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా మరియు యువత ప్రతినిధుల శక్తిని ఏకం చేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని చెప్పారు.

## కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించిన జిట్టా సునీల్ కుమార్ యాదవ్

### ఏఐసీసీ అబ్జర్వర్ అంజలికి దరఖాస్తు అందజేత



కూకట్‌పల్లి, అక్టోబర్ 14(వాయిస్ టుడే) కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు రేసులో జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఉన్నారు. మంగళవారం మూసాపేట్ లియో బ్యాంక్ ఎట్ హాల్లో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపికలో జిల్లా ఇన్చార్జిగా వచ్చిన ఏఐసిసి అబ్జర్వర్ అంజలికి మంగళవారం దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఏఐసిసి పర్యవేక్షణలో డిసిసి నియామక ఏఐసిసి చైర్మన్ చల్లా వంశీ చంద్ రెడ్డి, పర్యవేక్షణలో ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్న డిసిసి అధ్యక్షుల నియామక విధానంలో భాగంగా గత 20 సంవత్సరాలుగా పార్టీలో ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్, జవహర్ బాల్ మంచ్ లో పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. నా అభ్యర్థిత్వాన్ని పరిగణంలోకి తీసుకోవాలని కోరాను.

# అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదు

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 14బీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయం యొక్క అభివృద్ధిలో భాగంగా దర్శనాలను భక్తులకు నిలిపివేస్తూ ఏకాంత సేవలు చేస్తూ అర్జిత సేవలు మరియు భక్తులు రాజన్న దర్శించుకునేదంతా భీమన్న ఆలయంలోకి మార్చడం అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ చేసిన ఆందోళనను , పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ యొక్క సూచనలను తీసుకొని ఈరోజు హిందువుల మనోభావాలను దెబ్బ తినకుండా అదే రకంగా భక్తుల యొక్క నమ్మకాలను వమ్ము చేయకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ అదే రకంగా అర్జిత సేవలను కూడా ఏర్పాటు చేస్తూ ఏదైతే రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేం ఆహ్వానిస్తూ ఉన్నాం అదే రకంగా భారతీయ జనతా పార్టీ హిందువుల మనోభావాలు భక్తులను నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుంది కాంక్షిస్తుంది కానీ అందులో భాగంగా భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది భీమన్న ఆలయంలో అర్జిత సేవలను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది కానీ ఈరోజు మా యొక్క ఆందోళనను గౌరవ పార్లమెంటు సభ్యులు సూచన లు తీసుకొని సూచనలు తీసుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం మరి దాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తున్నది ఎల్లవేళలా హిందువుల భక్తుల మనోభా వాలను కాపాడే భారతీయ జనతా పార్టీ యొక్క ఏకైక లక్ష్యం గా ముందుకు పోతున్నాం కనుక ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు.. ఈ కార్యక్రమంలో మాన్య రాంప్రసాద్, మోర రవి, సూరం వినయ్, దూడం సురేష్, దేవేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, సిద్ధి రాజు, వైశాలి వేముల సురేష్, మురళి, గాలి శ్రీనివాస్, శ్రీధర్, శేఖర్,రామారావు పాల్గొన్నారు.





## క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

ఎల్ బి నగర్, వాయిస్ టుడే అక్టోబర్ 14 మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని వినాయక్ నగర్ కాలనీ ఫేస్92 లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు.కాలనీలోని గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ లోడ్, లో-వోల్టేజ్ సమస్యలు, వీధి దీపాల లోపాలు వంటి అంశాలను కాల్ మీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రతిరోజు ఎదుర్కొనే విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో అధికారులు నేరుగా ప్రజల మధ్యకు రావడం ఒక మంచి ప్రయత్నం అన్నారు. డివిజన్‌లోని ప్రతి కాలనీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసి, విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అవసరం. విద్యుత్ శాఖ అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకుని తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ వారు నిర్వహించిన బస్తి బాట కార్యక్రమం వలన కాలనీల్లో సింగల్ ఫేస్,త్రీఫేస్ కరెంట్ సమస్యలను అదేవిధంగా పాత స్తంభాలు మార్చడం, కొత్త స్తంభాలు ఏర్పాటు మరయు వైర్లు ప్రమాదకరంగా ఉన్న సమస్యలు డివిజన్ ప్రజలందరూవెంటనే తెలియజేయడం వలన మరింత సమర్థవంతంగా డివిజన్ లో ఉన్న విద్యుత్ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ ఇ మిరాజుద్దీన్ ఖాద్రి, లైన్మెన్ యాదయ్య, దినేష్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు రుక్మారెడ్డి,ప్రవీణ్ గౌడ్, రవితేజ,మల్లికార్జున,మురళీధర్ రెడ్డి, సంజీవరెడ్డి, రామ్ రెడ్డి,యాదయ్య, పద్మారావు, వెంకట్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.



## జాతీయ న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం పై అవగాహన

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని కుసుమరామయ్య జడ్పీహెచ్ఎస్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు .బి. పుష్పలత (FAC) మాట్లాడుతూ, ప్రతి బాలికా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉందని తెలిపారు. చట్టాలపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ, ఈ బహుమతులు జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ యొక్క AEGIS కింద స్పాన్సర్ చేయబడి తీసుకోబడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఎస్ఐ వినీత రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మోతిలాల్, శ్రీ.ఎ.వేణు న్యాయవాది, .జి.ఆంజనేయులు న్యాయవాది ,సిహెచ్.భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.




## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క**

భద్రాద్రి కొత్తగూడెం, (వాయిస్ టుడే) అక్టోబర్ 14: బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శ్రీలత , జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**డిప్యూటీ సీఎం. భట్టి విక్రమార్క మల్లు**

**కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి**

**బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**హాజరైనరాజన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత**



వాయిస్ టుడేబీరాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14: బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఎం. హరిత హాజరయ్యారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యలతో సమావేశమై విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని సూచించారు.

సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని స్పష్టం చేశారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, వసతులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులకు సంబంధించిన అంశాలు ఉంటాయని యాజమాన్యాలకు తెలపాలని అన్నారు.

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పాఠశాల యాజమాన్యలతో చర్చించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు: కలెక్టర్ ఎం. హరిత**

జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 7 ఉండగా, 338 మంది చదువుతున్నారని, అలాగే ఎస్టీ విద్యార్థులకు ఒక స్కూల్ ఉండగా 35 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి విద్యాధికారి వినోద్ కుమార్, డీఎస్ సీడీఓ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీఅక్టోబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈరోజు గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని, ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలలో సత్సంబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని, ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్, సిబ్బంది ఉన్నారు.

## బాలాజీ కాటన్ మిల్లులో పత్తి కొనుగోలును పరిశీలించిన టిఆర్ఎస్ అధికార ప్రతినిధి మల్లికార్జున్రెడ్డి

**పత్తి రైతులను దోపిడీ చేస్తే సహించేది లేదు ...**

**రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని తక్కువ ధర చెల్లిస్తే సహించేది లేదు**

**ప్రభుత్వం వెంటనే సి సి ఐ కొనుగోలు కేంద్రాన్ని సకాలంలో ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 15 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలోని బాలాజీ పత్తి మిల్లులో ఈరోజు టిఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్రెడ్డి సందర్శించి మాట్లాడుతూ.. రైతులు అనేక పెట్టుబడులు పెట్టి కష్ట నష్టాలు ఓర్చుకొని పత్తి పంట ను పండిస్తే పత్తి వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని తక్కువ ధర చెల్లించి నిలువునా ముంచుతున్నారు పత్తి కీ ప్రభుత్వ మద్దతు 8100 ఉంటే కేవలం 4500 ను%శీ%డి 5500 మాత్రమే చెల్లిస్తున్నారు పత్తి లో తేమ శాతం ఎక్కువ ఉంది మరియు గింజలు ఎక్కువ ఉన్నాయి అని సాకులు చెప్పుచు దాదాపు 3000 వేల పైగా తక్కువ చేస్తూ చెల్లిస్తూన్నారు రైతులను దోపిడీ చేస్తున్న కాటన్ మిల్లుల యజమానుల పై చర్యలు తీసుకునే పరిస్థితి ప్రభుత్వనికి లేదు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొని తిరగడం తప్ప రైతులను ఆదుకోవడం లో పూర్తిగా విఫలం చెందింది పత్తి సిజన్ ప్రారంభం అయి దాదాపు 15 రోజులు గడిచినాది కనీసం ఇప్పటికై ప్రభుత్వం చొరవ తీసుకొని సి సి ఐ కొనుగోలు కేంద్రాన్ని సకాలంలో ఏర్పాటు చేసి రైతులకు సరి అయినా గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుంది ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నాయకులు మల్కి రెడ్డి మోహన్ రెడ్డి మేకల వికాస్ యాదవ్ పాలుగోన్నారు

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 14: వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు-కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖాధికారులు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని, అందులో సన్నరకం 2,02,862 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 35,315 మెట్రిక్ టన్నులు ఉంటాయని తెలిపారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలను వివరించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389, సాధారణ గ్రేడ్ రకానికి రూ.2,369 సన్న రకంధాన్యానికి అదనంగా 500 రూపాయలు ప్రతి క్వింటాకు 2889 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్‌లు, తేమ కొలిచే యంత్రాలు, తూకపు పరికరాలు, గన్నీ సంచులు వంటి సదుపాయాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.



రైతులకు టోకెన్ల వ్యవస్థ ద్వారా రద్దీ నియంత్రణ చేపట్టాలని, రైతు ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నంబర్‌కి వచ్చే ఓటిపి ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. గన్నీ సంచులు ఆన్లైన్‌లో నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, సంచులు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.

మన జిల్లాకు పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకను నివారించేందుకు సరిహద్దుల్లో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే ఆన్లైన్‌లో నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు.

ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే లేదా తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సంబంధిత ఇన్‌చార్జిలపై, మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు.

రైతులకు ధాన్యం విక్రయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంఎస్‌పి ధరలు, నాణ్యత ప్రమాణాలు, సంబంధిత అధికారుల వివరాలు, సన్న వడ్లు దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి స్పష్టంగా ప్రదర్శించాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్నీ సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు.

రైతు ఐరిస్ స్కానర్ ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియ పూర్తి అవుతుందని, రైతు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సీఎంఆర్ 2025-26 రబీ సీజన్‌కి సంబంధించిన డెలివరీలను సకాలంలో పూర్తి చేసేలా రైస్ మిల్లులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి రుక్మిణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు,డీసీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి బాబురావు, రవాణా శాఖ అధికారి వెంకటరమణ , తూనికలు-కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 15 అక్టోబరు 2025



## రాజన్న ఆలయం ముందు బీజేపీ మీడియా సమావేశం

### – జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

వేములవాడ, అక్టోబర్ 14 (వాయిస్ టుడే)బీ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధిలో భాగంగా రాజన్న గుడిలో జరిగే ఆర్జిత సేవలు,ఆకు పూజలు,కోడె మొక్కులు, ఇతర పూజ కార్యక్రమాలు భక్తుల సౌకర్యార్థం భీమన్న గుడిలోకి మార్చామనే ప్రకటన ఎప్పుడైతే వెలువడిందో.. అప్పటినుంచి భారతీయ జనతా పార్టీ భక్తుల మనోభావాలు, నమ్మకాన్ని కాపాడే విధంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, ఆందోళనను అర్థం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ సూచనలు సలహాలతో వేములవాడ రాజన్న గుడిలో ఆర్జిత సేవలతో పాటు,ఆకు పూజలు,అన్న పూజ,కోడె మొక్కులు ఆలయ ప్రాంగణంలోని కొనసాగిస్తామని నిన్నటి రోజు ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయం ద్వారా ఓ సర్కులర్ జారీ చేశారు. దానికి గాను భారతీయ జనతా పార్టీ హర్షిస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని స్పష్ట చేశారు. ఈ ప్రకటన నేపథ్యంలో ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నామని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలోనే భక్తులకు దర్శనం కల్పించాలనే తమ ఆలోచన ప్రభుత్వానికి అర్థమైంది కానీ, స్థానికంగా ఉన్న కొందరి నాయకులకు అర్థం కాలేదు అని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, శీలం రాజు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి మహేష్, యువ మోర్చా లీగల్ సెల్ రేగుల రాజకుమార్, వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, వేములవాడ పట్టణ మాజీ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, రూరల్ ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, సుంకరి సురేందర్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పోషణ మాసం సందర్భంగా ఆరోగ్యశాఖ వారిచే వ్యాసరచన మరియు అవగాహన సదస్సు

కరీంనగర్ రూరల్,అక్టోబర్ 14 (వాయిస్ టుడే):కొత్తపల్లి మండలం ఎలగందల ఆదర్శ పాఠశాలలో పోషణ మాసం సందర్భంగా ఆరోగ్య శాఖ వారిచే విద్యార్థులకు పోషకాహారం అనే అంశంపై వ్యాసరచన మరియు పోషకాహారం యొక్క ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్థానికంగా లభ్యమయ్యే పదార్థాలతో పోషక విలువలతో కూడిన వివిధ ఆహార పదార్థాలు తినుబండారాలు చేసి తీసుకువచ్చి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కొడిమ్యాల శ్రీనివాస్, మండల విద్యాధికారి టి.ఆనందం, మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రావిక, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ అరుణ గారు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం మరియు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చదరంగ పోటీలో ప్రతిభ కనబరిచిన దాసోహం ఆరాధ్యకు ప్రిన్సిపల్ ఫాదర్ కాసు శౌరెడ్డి అభినందనలు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్–14 వాయిస్ టుడే: ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ పోటీలలో ఎంపికైన సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దాసోహం ఆరాధ్య, పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల పదకొండవ తేదీన జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ అండర్ పద్నాలుగు సంవత్సరాలు, అండర్ పదిహేడు సంవత్సరాల విభాగంలో చదరంగ పోటీలలో జిల్లాలోని పలు మండలాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అండర్ పద్నాలుగు సంవత్సరాల విభాగంలో ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ పొంది, ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనందుకు విద్యార్థిని ఆరాధ్య ను పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కాసు షో రెడ్డి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని, చదరంగం క్రీడతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, పట్టుదల పెరిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్తారని అన్నారు..



## మానేరు వాగులో మంచినీటి బావిని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 14 వాయిస్ టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో మండలంలోని గట్టెపల్లి మానేరు వాగు లో ఉన్న మంచినీటి బావి లో మోటర్లు కాలిపోవడంతో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. పైనుండి వరద ఉధృతి అధికం కావడంతో బావి చుట్టూ ఉన్న ఇసుక కొట్టుకుపోయి మోటార్లు కాలిపోవడంతో వరద తగ్గిన అనంతరం మంగళవారం గట్టెపల్లి మంచినీటి బావిలో గల మోటర్లు ను రిపేర్ చేయించడం జరిగింది. గత వారం రోజులుగా మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలకు త్రాగునీరు కు కొంత ఇబ్బందులు ఎదుర్కోవడంతో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అంతరాయం లేకుండా సరఫరా చేసి బావిలో ఉన్న మోటార్లను ఆధునికరించిన అనంతరం యధావిధిగా మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మంచినీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా గృహప్రయాణాలపై ఎన్ఎస్ఓ సర్వే ప్రారంభం

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్–14 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో జాతీయ గణాంక శాఖ పథకాల అమలో భాగంగ దేశీయ పర్యటకవేయం జాతీయ గృహప్రయాణాలపై మంగళవారం అధికారులు సర్వే నిర్వహించారు. దేశీయ పర్యాటక వ్యయం పై నిర్వహించే సర్వేతో పర్యటన వ్యయ సమాచారం ఆధారంగా వస్తువులు సేవలను కొలిచేందుకు సాటిలైట్ అకౌంట్ తెరిచి ట్రావెల్ టూరిజం డెవలప్మెంట్ ఇండెక్స్ రూపొందించి పర్యాటక మంత్రిత్వ శాఖకు అందిస్తామని అధికారులు తెలిపారు ఇక దేశంలో మొదటిసారి నిర్వహిస్తున్న జాతీయ గృహ ప్రయాణ సర్వేతో ప్రజా రవాణా వినియోగంపై పూర్తి సమాచారం లభించేలా ప్రజల ప్రయాణ ప్రవర్తన పై సమాచారం సేకరించి రైల్వే మంత్రిత్వ శాఖకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ప్రణాళిక ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికై నిజమైన డెస్టినేషన్ మ్యాట్రిక్స్ ను రూపొందిస్తామని సేకరించిన కుటుంబ సమాచారాన్ని ఎక్కడ బహిర్గతం చేయకుండా అభివృద్ధి ప్రణాళిక విధానం నిర్మాణానికి ఎన్ఎస్ఓ ఉపయోగిస్తారని, తప్పుడు సమాచారంతో ప్రభుత్వ పాలనలో తప్పిదాలకు దారితీస్తాయని, ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రాకేష్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఎంపీఎస్ఓ భవాని, గణాంక శాఖ అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, శ్రీనాథ్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఖాజా ముజాహిద్దీన్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, కారోబార్ వెంకటేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## SGF అండర్ 14 విభాగంలో క్రికెట్ జిల్లా జట్టుకు సెలెక్ట్ అయిన పాలకుర్తి ఆశ్రితసాయిని అభినందించిన మునిగేల రాజు



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి లో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ అండర్ 14 విభాగంలో రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ సెలక్షన్స్ జిల్లా జట్టుకు సెలెక్ట్ అయిన విద్యార్థిని అభినందించి .... రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయి జట్టు కూడా సెలెక్ట్ కావాలని ఆశిస్తూ దానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.. అభినందించిన వారిలో AMC డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు,గడ్డమీది శ్రీను,సంచుల కిషన్,కూనవేని వినోద్,కొల వినేష్, గుగ్గిళ్ళ శరత్, గుగ్గిళ్ళ వెంకటేష్,నిహాంత్,అభి, శివ తదితరులు పాల్గొన్నారు.



## జిఎం (హెచ్.ఆర్. డి) టి. వెంకట రామ రెడ్డికి సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 14 : కొత్తగూడెం ఏరియాలో మంగళవారం న కొత్తగూడెం కార్పొరేట్ లోని హెచ్.ఆర్.డి డిపార్ట్మెంట్ నందు జిఎం గా విధులు నిర్వహిస్తూ 31.10.2025 న పదవీవిరమణ పొందబోతున్న టి. వెంకట రామరెడ్డి కి కొత్తగూడెం ఏరియా జిఎం జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్చం, శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టి. వెంకట రామ రెడ్డి సింగరేణి సంస్థ నందు 1983 సంవత్సరములో అపాయింట్మెంట్ అయి వివిధ విభాగములో వారు చేసిన సేవలను గుర్తుచేసుకొని వారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తో పాటు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్, వికె సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం రమేష్, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## త్రాగునీటి సరఫరా చేయాలని ఆందోళన

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 14 వాయిస్ టుడే ప్రతినిధి : పైలాన్ కాలనీ లోని కొన్ని వార్డులలో గత ఏడు రోజుల నుండి మోటర్లు రిపేరు అయిన కారణంగా మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజలతో కలిసి పైలాన్ కాలనీ బైపాస్ లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ హీరేకార్ రమేష్ జి ధర్నా రాస్తా రోక చేశారు ఈ సందర్భంగా రమేష్ జి మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మంచి నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని అధికారులు గమనించకపోవడం సోచనీయమన్నారు కూలి పని చేసే పేద ప్రజలకు మంచినీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సభావత్ చంద్రమౌళి నాయక్ గుజ్జుల కొండలు, నకిరేకంటి సైదులు మన్సూర్ కోట్ల సైదులు నాట్కో యూసుఫ్ అంజయ్య రాములునాయక్ గుజ్జుల వెంకటేశ్వర్లు ఏడుకొండలు లక్ష్మణ్ నాయక్ పాపులు సిద్దయ్య కోదండ తిమ్మలు వెంకటేశ్వర్లు రషీద్ కృష్ణ తిమ్మలు మహిళలు సైదాబీ వీనా బాయ్ అరుణ సులోచన పద్మ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై హుస్నాబాద్ పోలీసుల దాడి

### 6,010/- వేల రూపాయలు, 07 మొబైల్ ఫోన్లు, 4 మోటర్ సైకిల్లు స్వాధీనం

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 15 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ శివారు గాంధీనగర్ మామిడి తోటలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బందితో కలిసి వెళ్లి రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 6,010/- రూపాయలు, 07 మొబైల్ ఫోన్లు,04 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

1 జనగామ కమలాకర్ , 2 సాటికేం రమేష్. 3 సల్లూరి పరుశురాం , 4 కొండం సంపత్ రెడ్డి, 5 చెట్ల సంజీవ్ , 6 పిట్టల సంజయ్, 7 కొమిరే పరుశరాములు అందరి నివాసం హుస్నాబాద్ పట్టణం గాంధీనగర్ ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి, మాట్లాడుతూలి గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



## ఓట్ చోర్ సంతకాల సేకరణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్

### జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్

చేవెళ్ల...అక్టోబర్ 14(వాయిస్ టుడే)ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ విజయవంతం అయిందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 20వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగింది. సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు శ్రీజ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే! ఓట్ చోరీకి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నుంచి నాయకులు మొదలు కార్యకర్తలు దాకా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ విజయానికి నాతో పాటు సహాయా సకరాలు అందించిన జిల్లా నాయకురాళ్ళు, నియోజకవర్గ అధ్యక్షురాలు, బ్లాక్ మండల మున్సిపల్, అధ్యక్షురాలు కార్యకర్తలకు శ్రీజ్యోతి బీమ్ భరత్ ధన్యవాదాలు తెలియజేశారు.




## రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజెపికి భారీ చేరికలు

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వివిధ గ్రామాల నుండి యువకులు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, ఎల్లారెడ్డిపేట మండల లోని పలు గ్రామాల యువకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి అల్లం నవీన్, లింబాద్రి ప్రవీణ్ ,నేవూరి శ్రీనివాస్ రెడ్డి, చందనం రామకృష్ణ, పెద్దవి ని వెంకట్, పలువురు యువకులు మరియు బుగ్గ రాజేశ్వర తండా గ్రామానికి చెందిన భాను శ్రీధర్, అరవింద్, రాజేష్, భూక్య మహేష్, బానోతులక్ష్మి ,పలువురు యువకులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, బిజెపి కండువా కప్పి పార్టీలోకి 100 మంది యువకులను ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితులై నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై మరియు గౌరవ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, పార్లమెంటు పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై పార్టీ లో చేరారు అదేవిధంగా పార్టీనీ అన్ని గ్రామాల్లో అందరం కలసికట్టుగా బలోపేతం చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముద్దుల బుగ్గారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంటా బాలకిషన్, నంది నరేష్, దాసరి గణేష్, చందుపట్ల రాజిరెడ్డి, రవీందర్, నాయక్, కృష్ణ, హరి, కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.